ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం



మహమ్మదాబాద్ : మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 2023- 24 సంవత్సరంకుగాను, ఎంపీసీ ,బైపీసీ, సీఈసీ,హెచ్‌ఈసీ అడ్మిషన్లకు విద్యార్థులు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని బుధవారం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎలాంటి ఫీజులు లేవని, ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రభుత్వమే ఇస్తు ందని తెలిపారు. మండలంలోని విద్యార్థులు, పక్క మండల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సెష్టబ్డి కమిటీ తరఫున నూతన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను సన్మానించారు. కళాశాల అభివృద్ధికి పూర్తి సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి విజయానంద్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య, అనంతయ్య గుప్తా, బాలరాజ్, ముంతాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



హన్వాడ : మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామ బీజేపీ ఎంపీటీసీ కొత్త లక్ష్మమ్మ అంజలిరెడ్డి హైదరాబాదులో రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ ఎస్‌లో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పను లను చూసి పార్టీలోకి చేరుతున్నామని చెబుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పేదల పార్టీ అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ , జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి ,కో ఆప్షన్ మెంబర్ మన్నాన్ , బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు, బెస్త యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ ,టీఎస్ ఐ- పాస్ సమావేశంలో ఆయా పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ టీఎస్ ఐ-పాస్ చట్టం 2014 ప్రకారం పరిశ్రమల శాఖతోపాటు, కాలుష్య నియంత్రణ మండలి, ఎలక్ట్రికల్, ఫ్యాక్టరీలు, కమర్షియల్ ట్యాక్స్, గ్రౌండ్ వాటర్, లేబర్ తదితర అన్ని శాఖలు వారి శాఖ తరఫున ఇవ్వాల్సిన అనుమతులు సకాలంలో ఇవ్వాలని, నిర్దేశించిన సమయంలో ఇవ్వాలని చెప్పారు. కాగా 2016 నుంచి ఇప్పటివరకు టీఎస్ ఐ-పాస్ చట్టం కింద జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 1561 దరఖాస్తులు రాగా, వాటిలో దాదాపు 1300 కు పైగా దరఖాస్తుల కు అనుమతులు ఇవ్వడం జరిగిందని, 155 దరఖాస్తులు వివిధ కారణాలవల్ల తిరస్కరణకు గురయ్యాయని పేర్కొన్నారు. మిగితావి ప్రాసెస్‌లో ఉన్నట్టు అధికారులు వివరించారు. ఈ సమావేశంలోని టీ - ప్రయిడ్ కింద ఎస్సీ,ఎస్ టీ లబ్ధిదారులకు ఐదు ట్రాక్టర్లు, ట్రాలీలు, ఎస్టీలకు 10 , దివ్యాంగులకు ఒక దరఖాస్తులు రాగా వాటికి సమావేశం అనుమతులు ఇచ్చింది. అలాగే తొమ్మిది కార్లు, నాలుగు బోర్లు, గూడ్స్ క్యారియర్లు మొత్తం 29 మంది లబ్ధిదారులకు అనుమతులు మంజూరు చేసింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ బాబురావు తో పాటు, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

అభివృద్ధికి ఆకర్షితులై..

బీఆర్ఎస్‌లోకి చేరిక : ఎమ్మెల్యే

రాజాపూర్ : రాజపూర్ జెడ్పీటీసీ మోహన్‌నాయక్ అగ్రహారం , పొట్లపల్లి రాంరెడ్డి కృషితో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి నిరంతరంగా వలసలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఇందులో భాగంగా రాజపూర్ మండలం కల్లెపల్లి గ్రామం నుంచి కాంగ్రెస్ సర్పంచ్ చిన్న శ్రీశైలంతో సహా 20 మంది, అగ్రహారం , పోట్లపల్లి గ్రామం నుంచి నుంచి మాజీ డిప్యూటీ సర్పంచ్ తో పాటు 50 మంది, 7వ వార్డు అబ్దుల్ కలాం కాలనీ నుంచి 25 మంది ఎమ్మెల్యేసమక్షంలో పార్టీలో చేరారు. సందర్భంగా వారందరికీ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లో చేరిన వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఇంత పెద్దఎత్తున అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని, గత తొమ్మిది ఏళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధికి, అమలు పరిచిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరినట్లు చెప్పారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణ గల నాయకులకు పార్టీలో తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

- టీ. ఎస్.యూటీ.ఎఫ్ జిల్లా కమిటీ

మహబూబ్ నగర్ :

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ హైదరా బాద్‌లో ఇందిరా పార్క్ వద్ద సెప్టెంబర్ 1 న తలపెట్టిన రాష్ట్ర స్థాయి మహాధర్నా ను విజయవంతం చేయా లని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటి పిలుపునిచ్చింది. బుధవారం అత్యవసరంగా ఆన్లైన్లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. వెంకటేష్, కె.రవికుమార్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా సమస్యలన్నీ పెండింగ్‌లో ఉన్నాయని, ఇది సరి కాదని అదేవిదంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణ అధికారుల ఖాళీలను పదోన్నతులు ద్వారా పూర్తి ఖాళీలతో రెగ్యులర్ నియామకాలు చేపట్టాలనే తదితర సమస్యల సాధనకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దశలవారి పోరాట కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో సెప్టెంబర్ 1న జరిగే మహాధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పీ. ఉమాదేవి, ఆర్. నర్సిములు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ కిష్టయ్య, శ్రీనివాసులు, సృజన, జిల్లా కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లింగా కర్షక బుట్టలతో ..

గులాబీ రంగు పురుగు నివారణ

- వ్యవసాయ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు



మిడ్జిల్ : ప్రత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలతో సస్యరక్షణ నివారణ సాధ్యమవుతుందని వ్యవసాయ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మండలంలోని ధోనూరు గ్రామంలో జాగృతి ప్రాజెక్టు లో భాగంగా యల్డిస, బేయర్ క్రాఫ్ సైన్స్ , వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్తిలో వచ్చు గులాబీ రంగు పురుగు యొక్క యాజమాన్యంపై రైతులకు ఆగాన కల్పించారు. రైతులతో కలిసి ప్రత్తి పంటలను పరిశీలించారు. గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉన్నదని రైతులు విత్తిన 45 రోజుల నుంచి గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించడానికి లింగాకర్షక బుట్టలు అమర్చాలని సూచించారు. వరసగా 3 రోజులు బుట్టలలో 8 తల్లిరెక్కల పురుగులు పడడం గమనించిన లేదా 10 శాతం గుడ్డి పూలు లేదా 10 శాతం పురుగు ఆశించిన కాయలు గమనించిన వెంటనె సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. గుడ్డి పూలు ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలని, మందులు ఉదయం పూట 10 గం లోపు గాని సాయత్రం 7 గం లోపు గాని పిచికారి చేయాలని సూచించారు. గులాబీ రంగు పురుగు నివారనకు ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజోఏట్ 0.5 గ్రా లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా క్వినాలోఫాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. వంట చివరి దశలో క్లోరోపైరిఫాస్, సైపర్ మెత్రిన్ 2 మిలీ లేదా ప్రొఫెనోఫాస్ , సైపర్ మెత్రిన్ 2 మిలీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సిద్ధార్థ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమకు చిహ్నం రాఖీ

- రాఖీతో మానవసంబంధా మెరుగు
- రాఖీల సందడిలో అన్న చెల్లెళ్లు, అక్క తమ్ముడు
- రాజకీయ నాయకులు , ప్రజల మధ్య హడావుడి

రాఖీ పండుగ అనగానే మనకు అక్క తమ్ముళ్లు.. అన్న చెల్లెలు గుర్తుకు వస్తారు. అన్న ఎంత దూరంలో ఉన్న చెల్లెలు పోయి రాఖీ రోజు చెయ్యి మణికట్టుకు రాఖీని కడతారు. అన్న చెల్లెళ్లతో పాటు అక్క తమ్ముళు సోదర సంబంధం కలిగిన ప్రతి వ్యక్తులు ఈ రాఖీ లను కట్టి ప్రేమను పొందుతారు. తాజాగా రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు సైతం ఘనంగా జరుపుకుంటారు. విద్యార్థులు జిల్లా కలెక్టర్కు మహి ళలు ప్రజాప్రతి నిధులకు రాఖీలు కట్టి విశాల హృద యాలను చాటుకుంటారు. ఇప్పుడు కొత్త ట్రెండు మొదలైంది. రక్షాబంధన్‌లో పార్టీలకతీతంగా ప్రభు త్వ, ప్రైవేటు వ్యక్తులు ప్రతి ఒక్కరూ. పాల్గొనడం విశేషం.



మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఎంతో ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ వేడుకలకు సమయం ఆసన్నమైంది. ఈ పండుగ అన్నా చెల్లె, తమ్ముడు అక్కల మధ్య బంధాన్ని, అనురాగాన్ని ప్రేమను తెలుపుతుంది. ఈ పండుగలో అక్కా, చెల్లెల్లు అన్నలు, తమ్ముల మణికట్టుకు రాఖీలు కడతారు. రాఖీ వారి దీర్ఘాయుష్షు, సంతోషాన్ని సూచిస్తుంది. అలాగే అన్నలు చెల్లెల్లకు బహుమతులు ఇస్తూ ఆమెకు ఎప్పుడూ అండగా, రక్షణగా ఉంటానని మాటిస్తారు. ఈ ఏడాది రాఖీ పండుగ రోజున తోబుట్టువులంతా వారి సోదరులకు రాఖీలు కట్టాలని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఈ ఏడాది రాఖీ పండుగను జరుపుకునే విషయంలో ఓ సమస్య వచ్చి పడింది. ఏ రోజున రాఖీ పండుగ జరుపుకోవాలి.. ఆగస్టు 30న లేక 31వ తేదీనా.. ఏ రోజు జరుపుకోవాలనే విషయంపై సందిగ్ధత ఏర్పడింది. సాధారంగా ఈ పండుగను 'రాఖీ లేదా రక్షా బంధన్' అనే పేరుతో పిలుస్తారు. రక్షా బంధన్.. ప్రతి ఏడాది శ్రావణ మాసం పూర్ణిమ తిథి నాడు వస్తుంది. ఈ పండుగ రోజున సోదరీమణులు.. సోదరుల శ్రేయస్సు, దీర్ఘాయువు కోరుతూ.. వారి సోదరుల మణికట్టు చుట్టూ రాఖీలను కడతారు. తెలుగు క్యాలెండర్ ప్రకారం.. రక్షా బంధన్ ప్రతి ఏడాది పౌర్ణమి నాడు జరుపుకుంటారు. ఈ సారి రక్షా బంధన్ పండుగను భద్రకాలం కారణంగా ఆగస్టు 30, 31 తేదీన రెండు రోజుల పాటు జరుపుకోనున్నారు. రాఖీ పండుగను ఎప్పుడూ కూడా భద్రకాలం లేని కాలంలోనే జరుపుకోవాలి. రక్షాబంధన్ ఆగస్టు 30 న మొదలవుతోంది . అయితే ఆ రోజున భద్రకాలం ఉంది. ఆగస్టు 30న రాత్రి 9:01 గంటలకు భద్రకాలం ముగుస్తుంది. ఆ తర్వాత రోజు రాఖీ పౌర్ణమి ని ఘనంగా జరుపుకుంటారు.

రక్షణ కోసం వేడుకలు..

మనది పురుషాధిక్య సమాజం. పురుషులు స్త్రీలపై దాడులకు పాల్పడుతుంటారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో పురుషుల నుంచి రక్షణ కోసం వారి నుంచి ప్రేమను పంచడం కోసం రాఖీ పండుగను విస్తృతంగా ప్రచా రంలోకి తెచ్చినట్లు తెలుస్తోంది. రక్షాబంధన్ విషయంలో అనేక కథలు ఉన్నప్పటికీ ప్రధానంగా మహిళలు పురుషులు మధ్య సోదర సంబంధాలు మెరూపరచుకోవడానికే విస్తృత ప్రచారం జరిగిందనే విషయం తెలిసిందే.

మహిళా బిల్లును ఆమోదింప చేయాలి..



రాఖీ పండుగ రోజు ప్రేమ పంచడంతోపాటు మహిళలకు పురుషులతో సమానంగా హక్కులు వస్తేనే మహిళలు గౌరవించబడతారు. ముఖ్యంగా పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడం సరికాదు. అనేక చట్టాలను తీసుకొస్తున్న బిజెపి కేంద్రంలో మహిళా బిల్లును ఆమోదింప చేయడంలో ఎందుకు తాత్సారం చేస్తోంది. ఇప్పటికైనా పార్లమెంటులో ఏకగ్రీవంగా మహిళా బిల్లును ఆమోదింప చేసి వారికి రావలసిన న్యాయమైన హక్కులను పొందేలా చేయాలి.

- కొండ కింది కవిత, పాలమూరు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి.

మహిళలకు రక్షణ కల్పించాలి..



దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ముఖ్యంగా పురుషాధిక్య సమాజంలో సమాన హక్కులు రావాలంటే మహిళా బిల్లు రావాలి. రాష్ట్ర శాసనసభకు జరుగుతున్న ఎన్నికల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి. పార్లమెంటు అసెంబ్లీలో సీట్లలో సగభాగం మహిళలు ఉన్నప్పుడే వారి హక్కులు అమలవుతాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మహిళలకు సమాన వాటా కల్పించేందుకు కృషి చేయాలని కోరుతున్నాం.

- రోహిణి గోవర్ధన్ రెడ్డి, జెడ్పీటీసీ తాదురు.

ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం

- సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో విఫలమైందని , అధిక ధరలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్ అన్నారు. మంగళవారం సీపీఎం మహబూబ్‌నగర్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అధిక ధరలను నిరసిస్తూ సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఏడవ తేదీ వరకు గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు వివిధ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ ఉన్న ప్రతీ గ్రామంలో అధిక ధరలను నిరసిస్తూ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎండగట్టాలన్నారు. ఉమ్మడి పౌర స్మృతి , మణిపూర్ ఘటనలను ఉపయోగించుకొని బీజేపీ ప్రజల మధ్య విభజన చేస్తుందని విమర్శించారు. యువతకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం పెరుగుతుందని , ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు హామీ అమలు చేయక పోగా ఉన్న ఉద్యోగాలు తొలగిస్తుందని విమర్శించారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి బీజేపీ మతం రంగు పులమ డం సరైంది కాదన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోను , తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలోను పాల్గొనని బీజేపీ , ఆర్ ఎస్ ఎస్ లు రైతాంగ పోరాటం హిందూ , ముస్లిం ల మధ్య పోరాటంగా చిత్రీ కరిస్తున్నారని విమర్శించారు. బీజేపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్స వాలను సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు జిల్లాలో విస్తృతంగా చేయాలని చెప్పారు. సీపీ ఎం జిల్లా కార్యదర్శి ఎ రాములు మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న సమస్యల పై ఆందోళనలు చేస్తామని అన్నారు. సాగు నీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కురుమూర్తి , వీ పద్మ , జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మయ్య , మోహన్ , దీప్ల నాయక్ , జగన్ , రాజ్ కుమార్ , నర్సింహులు , సీనియర్ నాయకులు అర్ రాంరెడ్డి , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరును మార్చుకోవాలి

- మాజీ మంత్రి నాగం



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి :

విద్యార్థుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును మార్చుకోవాలని మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ తెచ్చుకున్నది, నీళ్ల నిధులు నియామకాల కోసం, ఎందరో విద్యార్థుల ఆత్మ బలిదానాల జరిగిన తర్వాత తెలంగాణ సిద్ధిం చిందని, అలాంటి తెలంగాణలో కేసీఆర్ విద్యార్థుల పట్ల ఎంతో దుర్మార్గంగా ప్రవర్తిస్తున్న తీరును మార్చుకోని, వెంటనే విద్యార్థులకు మెగా డీఎస్సీ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తన మాటలను వెనక్కి తీసుకోవాలని, కాంగ్రెస్ కార్యకర్తలను తన క్యాడర్ తో చంపేస్తా నరికేస్తా అనే వాఖ్యాలను నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో, ఏ యొక్క నాయకుడు ఇలాంటి మాటలకు తావు తీసుకురాలేదు, ఎమ్మెల్యే గన్ లైసెన్స్ ఉంటే వెంటనే లైసెస్ తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, లేదంటే మతిభ్ర మించిన తీరును చూసినట్లయితే కాల్పులకు పేద ప్రజలు గురికాక తప్పడం లేదనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తనతో ఉన్న గన్నును స్వాధీనం చేసుకోవాలని అధికారులను కోరారు. ఎమ్మెల్యే అంటే నియోజకవర్గంలోని వ్యాపార వేత్తలకు హడలు పుట్టించే విధంగా వ్యవహరిస్తున్న శైలీ చూస్తున్నామని పేర్కొన్నారు. మర్రి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉండే అర్హత లేదని, ఎందుకంటే రాజ్యాంగబద్ధంగా నియోజకవర్గ, ప్రథమ పౌరుడుగా ఎన్నుకున్నారు. నియోజకవర్గానికి ఒక మార్గదర్శకులుగా ఒక మంచి వాతావరణాన్ని కల్పిస్తూ అభివృద్ధి బాటలో నడిపించేది పోయి ఇలా చంపేస్తా అన్ని ఎమ్మెల్యేగా విధులను నిర్వహిస్తే పెను ప్రమాదం ఉంటుందని వెంటనే ఎమ్మెల్యే పదవిని బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు ప్రజల్లోకి మమేకమై వెళ్లి ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల పట్ల ఎంతో శ్రద్ధ వహించిన, నాకు మాత్రమే తప్ప టికెట్ ఎవరికి వస్తుంది, కచ్చితంగా టికెట్టు నాదే గెలవబోయేది నేనే, టికెట్ కోసం రాహుల్ గాంధీని, కలిసి తెచ్చుకునే బాధ్యత నాది, గెలిపించే బాధ్యత ప్రజలదని పేర్కొన్నారు.

రైతులకు ఉపయోగపడని లక్ష రుణమాఫీ

- కాంగ్రెస్ డిక్లరేషన్లు తూచా తప్పకుండా అమలు చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీఎంఆర్



నవ తెలంగాణ - మహబూబ్ తెలంగాణ

రైతాంగాన్ని 9 సంవత్సరాలు మోసం చేస్తూ వచ్చి ఎన్నికల వేళ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన లక్ష రుణమాఫీ రైతులకు ఉపయోగపడలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీ. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తూచా తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన 5 అంశాల హామీలను వంద రోజులలోపు నాలుగు అమలు చేశామని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. దళిత ముఖ్యమంత్రి గానీ, దళితులకు 3 ఎకరాల భూ పంపిణీ కానీ, అర్హులైన అందరికీ ఇల్లు నిర్మించడంలో గాని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకి ఇచ్చిన డిక్లరేషన్, యువత డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్, మైనార్టీ డిక్లరేషన్ అంశాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. విద్యారంగంలో 21 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే కేవలం 5 వేలకు నోటిఫికేషన్ ఇవ్వడం ఈ ప్రభుత్వ మోసకారితనానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు బీఆర్ఎస్ లీడర్ గల్లి గల్లి ఇంటికి తిరుగుతూ ఓట్లు వేయమని అడిగిన ప్రజల నుంచి స్పందన రావడం లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని, ఇచ్చిన హామీలు అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ బెనహర్, మహిళా విభాగం అధ్యక్షురాలు వసంత పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి ఘన సన్మానం

హన్వాడ : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల భూపతి దీప నైవేద్యాల అర్చకుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అర్చక సంఘం రాష్ట్ర కార్యదర్శి జీ. రవి స్వామి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్చకులకు గుర్తింపు దక్కిందని అన్నారు. దూప అర్చకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి పదవేలు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ , జెడ్పీటీసీ విజయనిర్మల, రమణ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మమ్మ , బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు, యాదయ్య , రామలింగంతో పాటు అర్చకులు పాల్గొన్నారు.

మంత్రికి రాఖీ కట్టిన జెడ్పీటీసీ



హన్వాడ : రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కి హైదరాబాదులో టూరిజం ప్లాజాలో బుధవారం జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాఖీ పండుగ ఎంతో పవిత్రమైన పండుగని అన్నదమ్ములు ,అక్కాచెల్లెళ్ల ఈ పండుగ ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి ఎంపిటిసి కొత్త లక్ష్మమ్మ అంజలి రెడ్డి నాయకులు యాదయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సమాజ్ ఉమ్మడి

జిల్లా కన్వీనర్‌గా శ్రీనివాస్‌సాగర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బీసీ సమాజ్ కన్వీనర్‌గా మాడల శ్రీనివాస్ సాగర్‌ను నియమించారు. బుధవారం రాష్ట్ర అధ్యక్షులు సంగం సూర్యారావు ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. ఉపాధి జిల్లా వ్యాప్తంగా అన్ని బీసీ సంఘాలను ఏకతాటిపై తీసుకొచ్చి బీసీ రాజ్యాంగ అధికారం కోసం కృషి చేయాలని సూచించారు. 14 నియోజకవర్గాల్లో రాజకీయాలకు అతీతంగా బీసీలను ఐక్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, ప్రదీప్, సత్యం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

రాజాపూర్ : మండలంలోని దొండ్లపల్లి గ్రామనికి చెందిన ములమడత రమేష్ కుమార్తె నందిని వివాహానికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి రూ.10,000/-ల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, వార్డు సభ్యులు లింగమయ్య, పండ్ల చెన్నయ్య, శేఖర్, బాలస్వామి, సుధఖర్, మల్లేష్, రమేష్, మల్లేశ్, మల్లేష్, శివలింగం, రమేష్, అంజి, సత్యం, రామకృష్ణ, భాస్కర్, గ్రామస్తులు , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
వనపర్తి
గురువారం 31 ఆగస్టు 2023 2

కరోనా సమయంలో.. ఏఎన్ఎంల సేవలు అభినందనీయం

• సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ.జబ్బార్



వనపర్తి : కరోనా సమయంలో ఏఎన్ఎంల సేవలు అభినందనీయమని సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ.జబ్బార్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట రెండవ ఏఎన్ఎంలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న దీక్షలు 15వ రోజుకు చేరుకోవడంతో ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించి ఎం.డీ.జబ్బార్ మాట్లాడారు. కరోనా విపత్తు సమయంలో ఏఎన్ఎంలు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని, అది ఎంతో భయంకరమైన వ్యాధి అని తెలిసినప్పటికీ ఏ మాత్రం భయపడకుండా ప్రజాసేవయే తమకు ముఖ్యమని తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి వైద్య సేవలు అందించినటువంటి వైద్య సిబ్బంది, ఏఎన్ఎంల సేవలు ఎంతో అమూల్యమైనవని కొనియాడారు. అలాంటి అమూల్యమైన సేవలను అందిస్తున్నటువంటి రెండవ ఏఎన్ఎం లను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, వారి సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి పరీక్షలు లేకుండా రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వారికి భరోసానిస్తూ 15 రోజులు అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఏమాత్రం భయపడవద్దని, పోరాటాన్ని హక్కులను సాధించుకునేంతవరకు కొనసాగించాలని,సీపీఎం పార్టీ, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలన్నీ తమకు అండగా నిలబడతాయని మనోధైర్యాన్ని అందించారు. గురువారం రాఖీ పౌర్ణమి ఉండడంతో తమ దీక్షా శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా ఎం.డీ జబ్బర్ కు రెండవ ఏఎన్ఎంలు రాఖీని కట్టి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించుకునేంతవరకు తమకు అండగా నిలబడాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇస్తూ వారి సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు మద్దతు అందజేస్తామని తెలిపారు.

కలెక్టరేట్ ఏవోకు వినతి



వనపర్తి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన మూడు రోజుల రిలే నిరాహార దీక్షలో భాగంగా సమగ్ర శిక్ష జేఏసీ ఉద్యోగులు వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఏవోకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి సౌమ్యరాణి, వెంకటేష్, మామహేశ్వర్ రెడ్డి మెసెంజర్ లో నుంచి వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు అరుణ, మీడియా ఇంచార్జ్ మహమ్మద్ వహీద్, శ్రీనాథ్, రమేష్,కేజీబీవీ సరిత తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

పెబ్బేరు : తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గ్రామస్తులు గుమ్మడం లో పర్యటిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సువర్ణ మాట్లాడుతూ గ్రామాన్ని మండల కేంద్రంలో ప్రకటించేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని, చుట్టుపక్కల గ్రామాలైన యాపర్ల, గుమ్మడం తాండా, తిప్పాయపల్లి, అయ్యవారిపల్లి, పాతపల్లి, బూడిదపాడు, ఈర్ల దిన్నె గ్రామాలలో మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు కమిటీ అధ్యక్షుడు కావలి కురుమన్న మాట్లాడుతూ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని మంత్రి నిరంజన్ రెడ్డి కూడా కలిసి విజ్ఞప్తి చేసినట్లు , మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముష్టి వెంకటేశ్వర్లు, రాజు, రాముడు, ఆశన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు చట్టాలపై అవగాహన



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ లో బాలబాలికలకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 యొక్క సేవలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారికి రక్షణ చట్టాలు , బాలల హక్కులపై వివరించారు. ప్రధానంగా జీవించే హక్కు , రక్షణ హక్కు , అభివృద్ధి చెందేహక్కు , భాగ్యస్వామ్య హక్కులపై వారికి వివరించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన చట్టాలు పటిష్టంగా అమలు జరుగుతున్నాయని పిల్లలు వారి జీవితంలో వారి హక్కులకు ఇతరులు భంగం కలిగించిన వారి స్వేచ్ఛకు ఇబ్బందులు కలిగించిన వారిపై లైంగిక ఆలోచనలు చేసే లైంగిక దాడులకు గురిచేసిన వారికి ఫోక్సో చట్టం ప్రకారం ఏడు సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల వరకు గరిష్టంగా జైలు శిక్షకు గురవుతారని తెలిపారు. మీ యొక్క నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకొని లక్ష్యం సాధన వైపు ప్రయాణించాలని, ఇష్టంతో చదివి ప్రాజెక్టు కావాలని పాఠశాలలకు తల్లిదండ్రులకు గొప్ప గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాబెర్ , రాజు , రాజనగరం , రాజేష్, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను.. అభినందించిన ప్రిన్సిపాల్

వనపర్తి రూరల్ : ఆగస్టు 29 స్పోర్ట్స్ డే సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో విద్యార్థులకు ఫుట్ బాల్ పోటీలను నిర్వహించారు ఈ పోటీలో మాస్టర్ మైండ్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకున్నారు ఎందుకుగాను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం గౌతమ్ కుమార్ ఆ విద్యార్థులను అభినందించారు.



సరళమైన పద్ధతిలో విద్యను బోధించాలి

• కలెక్టర్ తేజ నందలాల్ పరివార్



పెబ్బేరు : విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే చదువు పట్ల ఆసక్తి పెరిగే విధంగా సరళమైన పద్ధతిలో విద్యాభ్యాసం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. బుధవారం పెబ్బేరు మండలంలో పర్యటించి పాఠశాలల ఆకస్మిక తనిఖీ, మన ఊరు-మనబడి పనులు, ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. పెబ్బేరు మండలంలోని కిష్టారెడ్డి పేట ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు శాతం, పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోర్డుపై అక్షరాలు, పదాలు రాసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే రీతిలో వారితో మమేకమై విద్యాభ్యాసం చేయాలని అప్పుడే విద్యార్థులకు చదువు పట్ల చిన్నతనంలోనే ఆసక్తి పెరుగుతుందన్నారు. అనంతరం పెబ్బేరు మండలంలోని చెలిమిల్ల, యాపర్ల, గుమ్మడం, గుమ్మడం తాండా, బున్యాదిపూర్, పెంచికల్ పాడు, జనుంపల్లి, రంగాపూర్ పోలింగ్ స్టేషన్లలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రతి చోట బూత్ లెవల్ ఆగిసర్లతో మాట్లాడారు. ఇప్పటి వరకు ఫారం 6,7,8 ఎన్ని వచ్చాయి, ప్రజలు వచ్చి మీ దగ్గర ఉన్న ఓటరు జాబితా చూసుకుంటున్నారా లేదా, ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 18 సంవత్సరాల వయస్సు అక్టోబర్ 1, 2023 నాటికి పూర్తి చేసుకుంటున్న లేదా ఆ పైన వయస్సు గల ప్రతి యువతను గుర్తించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించాలని ఆదేశించారు. ప్రతి దివ్యాంగులను ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించి మార్క్ చేయించాలని సూచించారు. గుమ్మడం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, మన ఉరు మన బడి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు త్వరగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

మెడికల్ విద్యార్థులకు సన్మానం



ఆత్మకూర్ : ఆత్మకూరు, అమరచింత మండల పరిధిలోని 2023లో మెడికల్ సీట్లు సాధించిన దళిత విద్యార్థులకు దళిత సంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు. ఇట్టి సన్మానం పొందిన విద్యార్థులు అమరచింత మున్సిపల్ పట్టణానికి చెందిన కె.అరవింద్, ఎస్.నిఖిత, కే.అఖిల్, ఎస్.వినోద్, ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల గ్రామానికి చెందిన కె.రోషిని, కే.ప్రశాంత్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్, సావిత్రి బాయి, పూలే ఆలోచనల విధానాలకు అనుగుణంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు.పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు నీట్‌లో ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇంకా ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, అంబేద్కర్ సంఘ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.విజయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు, ఉపాధ్యక్షులు ఎస్.అజయ్, సీఐటీయూ జిల్లా నాయకులు ఏ.బుచ్చన్న, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : మెడికల్ చదువులో అత్యంత ప్రతిభను కనబరచి మరెన్నో విజయాలు సాధించాలని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఆకాంక్షించారు. మదనాపురం పట్టణ కేంద్రానికి చెందిన డీలర్ వెంకట్రాములు కుమారుడు రాజేష్, శంభు ప్రసాద్ కుమారుడు బానుతేజ ఇటీవల మెడికల్‌లో ఉచిత సీట్లను పొందినందుకు ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రావణ్ రెడ్డి, మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదగిరి, సర్పంచ్ రామ్ నారాయణ, నాయకులు జక్కులనాగన్న, చాంద్ పాషా, సత్యం యాదవ్, ఆవుల బాలకృష్ణ, మనోజ్ కుమార్, సూరి బాబు, అచ్యుత రెడ్డి, యాదగిరి, శివనారయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

• జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ-వనపర్తి



అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్స్ మినీ టీచర్లకు ఐ సీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీని అమలు చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ సమావేశం శారద అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్టా ఆంజనేయులు పాల్గొని ప్రసంగి ంచారు. ఆగస్టు 18న అంగన్వాడీ సంఘాలకు ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయా లన్నారు. హామీల అమలు కోసం సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టబో తున్నట్టు చెప్పారు. ఐసిడిఎస్ మంత్రి ఆగస్టు 18న సమావేశము జాయింట్ సమావేశం నిర్వహించి, సిఐటియు ఇచ్చిన వినతిపత్రం పై స్పందించి పలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు పర్మినెంట్ సాధ్యం కాదని, పిఆర్సి గతం కంటే ఎక్కువ వేతనాలు పెంచుతామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు, ఆసరా పింఛను చెల్లిస్తామని, 2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని, మినీ సెంటర్స్ అన్నింటిని మెయిన్ సెంటర్స్ గా మారుస్తామని హామీ ఇచ్చారన్నారు. అంగన్వాడి ఉద్యోగులు ఎవరైనా చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, ఆన్లైన్లో ఒకటే యాప్ ను ఉంచుతామని ,మిగతా యాపులను రద్దు చేస్తామన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు సంక్షేమ పథకాలు వర్తించే విధంగా సర్క్యులర్ జారీ చేస్తామని ,ప్రతి నెల 14వ తేదీ లోపల వేతనాలు చెల్లిస్తామని, గ్రోత్ మానిటరింగ్ మెటీరియల్స్ నాలుగు సప్లై చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. మిగిలిన డిమాండ్స్ మే నెలలో ఒక నెల అంతా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు ఇద్దరికీ ఒకేసారి సెలవులు ఇస్తామని, ఇతర సమస్యలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ అంశాలన్నింటినీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు గారితో చర్చించి ఈ హామీలు ఇస్తున్నామని సత్యవతి రాథోడ్ హామీ ఇచ్చారన్నారు. కానీ ప్రభుత్వం ఇటీవల అంగన్వాడీలకు మినీ వర్కర్స్ ను మెయిన్ టీచర్లుగా ప్రకటిస్తూ టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు రూ 50000 /- లు రిటర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని, ఆసరా పింఛన్ ఇస్తామని ఇవి మాత్రమే ప్రకటించారన్నారు. కాబట్టి జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుంచి నిరవధిక సమ్మెలోకి పోవాలని నిర్ణయం చేసి ఆగస్టు 28న రాష్ట్ర కమిషనర్కు సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. కాబట్టి ఈ ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి ఇచ్చిన హామీల అమలు చేయాలని, లేకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నారాయణమ్మ, జిల్లా కోశాధికారి రాధా, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి, ప్రాజెక్టు కార్యదర్శి సుమతి, జిల్లా నాయకులు లలిత, వరలక్ష్మీ, గోవిందమ్మ, శారద, అరుణ, వెంకటేశ్వరమ్మ జిల్లాలోని వనపర్తి, పెబ్బేర్, ఆత్మకూరు మూడు ప్రాజెక్టుల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడి



వనపర్తి : తమకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్స్ మంత్రి నిరంజన్ రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. పాలిటెక్నిక్ కళాశాల నుండి మంత్రి క్యాంప్ క్యాంప్ ఆఫీసు వరకు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించి, క్యాంపు కార్యాలయం పుట్టడించి, మంత్రి పిఏకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుచ్చమ్మ లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో ఆశ వర్కర్లకు పిక్సుడు వేతనం ఇస్తుంటే ధనిక రాష్ట్రం తెలంగాణలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. సమస్యల సాధనకు సంఘటిత పోరాటాల ద్వారానే తమ హక్కులు సాధించుకోవచ్చని వారు అన్నారు. వారితోషకాలు తమ వద్దని, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్లతో క్యాంపు కార్యాలయం ముట్టడి చేశామని తెలిపారు . ఈ రాష్ట్రంలో జిల్లాలో ఎమ్మెల్యేలు ఎంపీలు వాళ్ళ జీతాలు పెంచుకొని తీసుకుంటున్నారని, కానీ ప్రజల బాగోగుల పైన నిత్యం సేవలు చేస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించ కుంటే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మద్దిలేటి, ఆశా యూనియన్ నాయకులు శ్యామల, బాలమణి, చిట్టెమ్మ చెన్నమ్మ, కల్పన, శారద, రాగమ్మ, నసీన్, రేణుక, లత పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి : సీఐటీయూ



ఆత్మకూరు : అమచింత పట్టణంలో బుధవారం జీఎస్ భవన్‌లో మండల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీ.నరసింహ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎస్.రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటితర గల కార్మికులకు ఇప్పటివరకు సమగ్రమైన చట్టం తీసుకురాకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని, రోజువారీ కనీస వేతనం 800 రూపాయలు చెల్లించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేరళ మాదిరిగా దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస అవసరాలు కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి వారిని పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 11న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కావున ఇట్టి కార్యక్రమానికి ఆశ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అంగన్వాడి సమస్యలను పరిష్కరించడం కోసం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం కోసం ఈ నెల 11న నిరవధిక సమ్మె ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ బీడీ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ బుచ్చన్న, మునిసిపల్ జిల్లా నాయకులు ఎం ప్రభాకర్, ఆశ కార్యకర్తల జిల్లా నాయకురాలు సంధ్య, సీఐటీయూ నాయకులు నంది మల్ల రవి, ఎస్.రమేష్, డి.తిరుమలేష్, కాకి శ్రీను, ప్రకాశం, ఎం.మల్లేష్, జి.రాము తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

రేవల్లి : గోపాల్‌పేట్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుధవారం ధర్నాకు సంబంధించిన మహాధర్న జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. సెప్టెంబర్ ఒకటి హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద, మహాధర్నాను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయుల, రామకాంత్, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్‌పేట్ మండల గంగాన, ప్రధాన కార్యదర్శి సూరయ్య, రేవల్లి మండల అధ్యక్షులు రాములు యాదవ్, జిల్లా కోశాధికారి హమీద్, పాఠశాల ఉపాధ్యాయులు, సైదోద్దీన్, పరమేశ్వర చారి, నాగరాజు, సునీత, శెట్టి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఆడపిల్లను కాపాడుకుందాం

రేవల్లి : గోపాల్ పేట్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాఖీ పండుగ సందర్భంగా. (ఏబీవీపీ) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకాంత్ మాట్లాడుతూ, విద్యార్థులు బాలికల చేత బాలురులకు " రాఖీలు " కట్టించి రక్షాబంధన్ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ, ఆడపిల్లను బతక నిద్దాం, ఎదగ నిద్దాం, ఆడపిల్లను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిది, విద్యార్థులంతా సోదర భావంతో కలిసిమెలిసి ఉండి మన దేశ సంస్కృతి పరిరక్షణలో తోడ్పడాలని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, పరమేశ్వర చారి, హమీద్, నాగరాజు, గుణవతి, సునీత, సైదోద్దీన్, వెంకటేశ్వర శెట్టి, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కెఐఎల్ డీ-8 కాలువలో కాపరి మృతి

రేవల్లి : గోపాల్ పేట్ మండలంలో బుధవారం కెఐఎల్ డి -8 కాలువలో దిగిన వ్యక్తి గల్లంతై మతి చెందాడు. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం, పాన్ గల్ మండలం అన్నారం గ్రామానికి చెందిన బోయ భాస్కర్ (26) తండ్రి శ్రీను తల్లి కళావతమ్మ దంపతులకు ఓకే కుమారుడు. తండ్రి ఆరోగ్యం బాగా లేనందున భాస్కర్ గోపాల్ పేట్ చెందిన బాల్ రెడ్డి వద్ద (ఆరు నెలల) నుంచి బర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు. రోజు లాగే బర్రెలను మేతకు చాకలపల్లి శివారులో డి -8 కాల్వ వెంట వెళ్లాడు. ఇందులో ఒక బర్రె కాలువ దాటి " వరి చెనులో " పడిన దానిని చూసిన భాస్కర్, కాలువ దాటే ప్రయత్నంలో నీళ్లు ఉధృతంగా ప్రవహిస్తున్నడంతో, ఆ తాకిరికి భాస్కర్ కొట్టుకుపోయాడు. ఇదంతా చెనులో పనులు చేస్తున్న రైతులు అతని గమనిస్తుండగా గల్లంతయ్యాడు, అతని కోసం వెతుకగా రెండు కిలోమీటర్ల దూరంలో శవమై తేలాడు. వెంటనే రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, ఎస్సై ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి ఏరియా ఆసుపత్రికి తరలించమని తెలిపారు.

సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ

– సీనియర్ శాస్త్రవేత్త రాజేంద్ర కుమార్

మదనాపురం : మదనాపురం మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 15 వతేది నుంచి ఆరు రోజుల పాటు 15 మంది యువ రైతులకు సేంద్రియ వ్యవసాయంపై శిక్షణను ఇస్తున్నట్లు సీనియర్ శాస్త్రవేత్త రాజేంద్ర కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూత్ ఫర్ యాక్షన్ మదనాపురం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణకు 18సంవత్సరాలు పైబడిన వారు అర్హులన్నారు. ఆసక్తి గలవారు సెప్టెంబర్ 10 వ తేది లోపల పాస్ పోటో,ఆధార్ జిరాక్స్ లను కేవికె లోని సిబ్బందితో దరఖాస్తు చేసుకోవాలన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న యువ రైతులకు స్కిల్ ట్రైనింగ్ ఫర్ రూరల్, సమితి వారిచే ధృవీకరణ పత్రాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు C Chandrakala W/o Chakali Ramesh, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలి యజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The plot No.3 in Sy.No.34/Kha extent of 88.88 Square Yards situated at Dharur village and Mandal,Jogulamba Gadwal District.,**bou nded by ;**
East:plot No.4
West:plot No.2
North:plot No.10
South:15'feet's Road

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు V.Nagamani W/o V.Manohar, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

plot No.128 with plot area 133.33 Sq.yards,in sy.nos.24/B,27B,28/B,24/C,27/C,28/C,situated at Rajanagaram village,Wanaparthy mandal & dist., **boun de d by ;**
East:25 feet road.
West:plot no.113.
North:plot no.127
South:plot no.129.

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Mekala Shiva S/o Mekala Balaswamy,వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలి యజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house Plot No.03,extent of 201.60 sq.yards,in Sy.No.25,situated within the limits of Bheemaram Village shivar of Yendabetla village,merged in Nagarkurnool Municipality,Nagarkurnool Dist.,**bou nded by ;**
East:33 ft road
West:plot no.37
North:plot no.4
South; plot no.2

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

IN THE COURT OF THE DISTRICT JUDGE MAHABUBNAGAR
O.P.No. 04 OF 2021

Between;-
Patnam Pullamma and others
...Petitioners
And
Karne Narsimulu & others
... Respondents

To
Karne Narsimulu,S/o.Karne Veeranna,aged about 30 years,occ;Driver-cum owner of the Bolero Maxi Vehicle bearing No.TS-05-UA-6394,R/o.H.No.2-1,Tatikonda village of Bhoothpur mandal,Mahabubnagar District.
....Respondent No.1

Take notice of the fact that in the above O.P filed for compensation U/s.166 M.V. Act,1988 against you and two others and it is posted on 12-09-2023 for your appearance,in person or through an Advocate,in case you failed to appear before this Hon'ble court on 12-09-2023 at 10.30 AM,the case will be decided as expate against you.

//By order of the court//

B.HANMANTHU
B.A.LL.B
ADVOCATE,
H.No.1-7-51/3/A/2,
Near Old Bus Stand,
Monappagutta,
Mahabubnagar.
Cell No.9701261226

అన్ని పార్టీలు స్థానికులకే టికెట్‌ కేటాయించాలి

అచ్చంపేట : అన్ని రాజకీయ పార్టీలు స్థానికులకే టికెట్‌ ఇవ్వాలని స్థానిక నాయకత్వం రాజ్యాధికార పోరాట సమితి నాయకులు మీసాల విజయ్‌ కుమార్‌ అన్నారు. నవ తెలంగాణతో ఆయన బుధవారం మాట్లాడుతూ గత 60, 70 ఏండ్లుగా అచ్చంపేటను స్థానికేతరుల పాలిస్తుంటే ఈ ప్రాంతంలోని దళిత మేధావులకు ఏమైందని ప్రశ్నించారు. ఎస్సీలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఎస్సీ రిజర్వుడు స్థానాలను గుర్తించారన్నారు. ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడి అసెంబ్లీలో ఈ ప్రాంత ప్రజల సమస్యలు, ఉపాధి అవకాశాలపైన మాట్లాడి తన జాతికి మెరుగైన జీవనం గడిపేందుకు అవకాశాలు కల్పిస్తారని డాక్టర్‌ బీ.ఆర్‌.అంబేద్కర్‌ భావించారన్నారు. మన తాతలు, తండ్రులు ఆర్థికంగా లేకపోవడంతో ఇతర నియోజకవర్గాల నుంచి స్థానికేతరులు వచ్చి ఇక్కడ రిజర్వేషన్లను అనుభవిస్తున్నారన్నారు. కాని కాలం మారింది రాజకీయ పరిస్థి తులు మారాయనీ, నల్లమల్లలో దళిత సామాజిక వర్గానికి చెందిన మేధావులు, కళాకారులు, డాక్టర్లు, ఇంజనీర్లు వివిధ రంగాలలో నైపుణ్యత కలిగిన వారు ఉన్నారన్నారు. వీరంతా స్థానికేతరులు ఈ ప్రాంత రిజర్వేషన్లు అనుభవిస్తుంటే ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. మన ఆత్మ గౌరవాన్ని కాపాడు కుటూ మన ప్రాంతాన్ని మనమే పాలించుకుంటామని స్థానిక నాయకులు అంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 2023 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికులకు ఓట్లు వేసుకొని స్థానికులను గెలిపించుకుం టామన్నారు.




వంటగ్యాస్‌పై అధిక వసూలు

- అచ్చంపేటలో ఏజెన్సీ.. వసూలు చేసింది ఉప్పునుంతల
- సివిల్‌ సప్లై అధికారులకు బాధితుల ఫిర్యాదు
- మూడు నెలలు గడుస్తున్నా చర్యలు శూన్యం

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని రాయిచేడు గ్రామంలో జూన్‌ 13వ తేదీన భరత్‌గ్యాస్‌ డెలివరీ ట్రాలీ ఆటో వద్ద వంటగ్యాస్‌ వినియోగానికి వివిధ కుటుంబాలకు సంబంధించిన ఇంజమూరి ఆంజనేయులు, తోళ్ల అంజి, లలిత, అలివేల వినియోగదారులు నలుగురు నాలుగు సిలిండర్లను తీసుకున్నారు. ఒక సిలిండర్‌ ధర రసీదు రూ.1173 ఉండగా వినియోగదారుల నుండి రూ.1230 ఫోన్‌పే ద్వారా డెలివరీ బాయ్స్‌ సిలిండర్లు తీసుకున్న వినియోగదారుల నుండి వసూలు చేశారు. అంటే ఒక్క సిలిండర్‌ పై అదనంగా 57 రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. అదనంగా ఎందుకు వసూలు చేస్తున్నారని డెలివరీ బాయ్స్‌ను అక్కడే ప్రశ్నించిన వినియోగదారులు, పత్రిక విలేకరికి మితిమీరిన సమాధానం ఇచ్చారు. ఈ అధిక వసులపై సివిల్‌ సప్లై జిల్లా అధికారి దృష్టికి రాయిచేడు గ్రామస్తులు తీసుకెళ్లారు. మూడు నెలలు గడుస్తున్న ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువయ్యిందని వారు తెలిపారు. ఈ విషయం పైన సంబంధిత అధికారులు ఇప్పటికైనా పూర్తి విచారణ జరిపించి గ్యాస్‌ ఏజెన్సీ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేస్తున్నారు.





అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్‌ : కలెక్టర్‌

మహబూబ్‌నగర్‌ డెస్క్‌ : మానవీయ సంబంధాలను పటిష్టం చేస్తూ ప్రేమానురాగాలను పంచడమే రక్షా బంధన్‌ ఉద్దేశమని కలెక్టర్‌ పి.ఉదయ్‌కుమార్‌ అన్నారు. రక్షాబంధన్‌ పురస్కరించుకుని బుధవారం నాగర్‌కర్నూల్‌ శిశుమందిర్‌ పాఠశాల విద్యార్థులు సమీకృత కలెక్టరేట్‌ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్‌తో పాటు అక్కడ పని చేస్తున్న ఉద్యోగులందరికీ రాఖీకట్టి ప్రేమను పంచుకున్నారు. అనురాగం..ఆప్యాత.. అనుబంధాలను పంచేదే రాఖీ పండుగ అని కలెక్టర్‌ అభివర్ణించారు. సోదరి, సోదరుల అనుబంధానికి గుర్తుగా మాత్రమే కాకుండా ఆత్మీయుల మధ్య కూడా ఐకమత్యానికి చిహ్నంగా రాఖీ పౌర్ణమి పండుగ చేసుకుంటారన్నారు. విద్యార్థులు నైతిక విలువలతో విద్యలో రాణించి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆయన కోరారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్‌ రక్షా బంధన్‌ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శిశు మందిర్‌ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో బుధవారం రక్షాబంధన్‌ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని కేకే రెడ్డి, సిద్ధార్థ పాఠశాలలో విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి సోదర భావాన్నిచాటారు. 'నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష' అంటూ రాఖీలు కట్టి స్వీట్లు పంపిణీ చేశారు.





గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం : ఎమ్మెల్యే

అచ్చంపేట రూరల్‌ : ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శుల సామర్థ్యం, తెలివితేటల వలనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామాల అభివృద్ధిలో మీ పాత్ర కీలకమని ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్యే డాక్టర్‌ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్‌ ఆర్డర్‌ కాపీలను అడిషనల్‌ కలెక్టర్‌తో కలసి పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్‌ కార్యదర్శిలకు వారి సర్వీసులను క్రమబద్ధీకరణ అయినందుకు ప్రభుత్వం తరుపున వారికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఇంకా మరెన్నో పనులు చేపట్టాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు అడిషనల్‌ కలెక్టర్‌, ఎమ్మెల్యే గువ్వల బాలరాజులకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అడిషనల్‌ కలెక్టర్‌, డీఎస్‌పీఓలు, ఎంపీడీవోలు, జడ్పీటీసీ, పంచాయతీరాజ్‌ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పేద ప్రజల సంతోషమే ముఖ్యమంత్రి కేసీఆర్‌ ఆకాంక్ష : ఎమ్మెల్యే

తెలకపల్లి : తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల సంతోషమే ముఖ్యమంత్రి కేసీఆర్‌ ఆకాంక్ష, రైతుల సంక్షేమమే బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తున్నదని నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌ రెడ్డి అన్నారు. బుధవారం 5వ రోజు పాదయాత్రలో భాగంగా మండలంలోని గట్టు రాయిపాకుల, గట్టు నెల్లికుదురు, గౌరెడ్డిపల్లి, కమ్మరెడ్డిపల్లి, తెలకపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ రైతుల అభివృద్ధికి రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం పేదింటి కుటుంబాల్లోను ఆడబిడ్డ పెళ్లి అంటే భారం కాకూడదని కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్‌ పథకం తెచ్చారన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడు పేదింటి ఆడబిడ్డ వివాహానికి సహాయం చేయలేదని విమర్శించారు. ఆడపడుచులు సగౌరవంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్‌ లక్ష్యం, మహిళల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని ప్రజలు రైతులు ఆత్మాభిమానంతో బతకాలన్నదే కేసీఆర్‌ ఆకాంక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్‌ జక్క రఘునందన్‌ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్‌ మాధవరం హనుమంతరావు, ఎంపీపీ కొమ్ము మధు, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్‌ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



రైతులు భూముల క్రయ, విక్రయాలలో జాగ్రతలు పాటించాలి : సీనియర్‌ సివిల్‌ జడ్డ్‌ సబిత



మహబూబ్‌నగర్‌ డెస్క్‌ : రైతులు భూముల క్రయ, విక్రయాలు, విత్తనాలు కొనుగోలు విషయంలో తగు జాగ్రతలు పాటించాలని సీనియర్‌ సివిల్‌ జడ్జి, జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి జి.సబిత అన్నారు. బుధవారం బిజినపల్లి మండల మహదేవుని పేట గ్రామంలోని బీసీ కమ్యూనిటి హాల్‌లో జిల్లా న్యాయ సేవా సంస్థ అధ్వర్యంలో రైతులకు న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూముల క్రయ, విక్రయాలు చేసుకున్నప్పుడు సాదాకాగితాలపైన రాసుకొని అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కోర్టులో దాదాపు 200 పైన సాదబైనామ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇట్టి సాదాకాగితలు కోర్టులో చెల్లుబాటు కావు కనుక తప్పనిసరి భూమి క్రయ, విక్రయలను, భాగాపరిష్కారాలను హద్దులతో కూడిన రిజిస్ట్రేషన్‌ ద్వారానే కొనుగోలు చేయాలని సూచించారు. స్త్రీలకు సమాన ఆస్తి హక్కు అను చట్టం 1985 నుండి అమలులో ఉన్నప్పటికీ తెలంగాణలో 2005 నుంచి అమలు అవుతున్నదన్నారు. ఆడపిల్లలకు ఆస్తిలో వాట ఇవ్వకుండా సాదా కాగితాల ద్వారా కొడుకులకు మాత్రమే పంచినపుడు అట్టి పంపకం కోర్టులో చెల్లుబాటు కాదన్నారు. రిజిస్ట్రేషన్‌ ద్వార పంచినట్లితే చెల్లుబాటు అవుతుందని తెలిపారు. జీపీఏ ద్వారా ఇచ్చిన ఆస్తులు వారు బ్రతికున్నంతకాలం వారే అనుభవించుటకు హక్కు కలిగి ఉంటారన్నారు. వారసులకు జీపీఏ ద్వార వచ్చిన ఆస్తులపై ఎలాంటి హక్కు ఉండదు కనుకా రిజిస్ట్రేషన్‌ ద్వారా కొనుగోలు చేసి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి పంట దిగుబడులు రాక అనేక సమస్యలను ఎదురుకొంటున్నారు. విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోని సమస్యలు వచ్చినప్పుడు న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయస్థాన ప్రాంగణం జిల్లా న్యాయసేనా సంస్థను సంప్రదించవచ్చన్నారు. తరువాత తమ సమస్యలు పరిష్కరించుకుని జీవితంలో ప్రశాంతంగా ఉంటారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు న్యాయస్థానాల్లో పెండింగ్‌ ఉన్న కేసుల పరిష్కారానికి లీగల్‌సర్వీసెస్‌ అథారిటి ద్వారా సెప్టెంబర్‌ 9, 2023న జిల్లా లోక్‌ అదాలతి నిర్వహిస్తున్నామన్నారు. ఈ లోక్‌ అదాలత్‌లో భూ తగాదాలు కాని, లిగల్‌గా ఎలాంటి తగాదాలున్న అందులో రాజి చేసుకోవడానికి ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జూనియర్‌ న్యాయమూర్తులు ఎ.ప్రవీణ్‌ కుమార్‌, మౌనిక, సీనియర్‌ న్యాయ వాదులు మధుసుధన్‌ రావు, శ్యాం ప్రసాదరావు, సత్యనారాయ రావు, బాబు సియర్స్‌, బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షులు రఘునాథ్‌ రావు, శ్రీరామ్‌, రాంచంద్రయ్య, న్యాసేవా విభాగం సిబ్బంది దేవిక, కేశవరెడ్డి, గ్రామ సర్పంచ్‌ రాజేందర్‌ రెడ్డి, సబ్‌ ఇన్‌స్పెక్టర్‌ గోపాల్‌ నాయక్‌, చిన్యా నాయక్‌, శంకర్‌, రైతులు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌ 11 నుంచి అంగన్వాడీల నిరవధిక సమ్మె

మహబూబ్‌నగర్‌ డెస్క్‌ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని నాగర్‌కర్నూల్‌ జిల్లా కేంద్రంలో కలెక్టర్‌ ఉదయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, రిటర్మెంట్‌ బెనిఫిట్స్‌ పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటి చెల్లించాలని పనిభారం తగ్గించాలని సుదీర్ఘ కాలంగా అంగన్వాడీలు పోరాటం నిర్వహిస్తున్న ప్రభుత్వం తాతకాలికంగా కొద్ది మేర వేతనాలు పెంచి రిటర్మెంట్‌ బెనిఫిట్స్‌ తూతూ మంత్రంగా చెల్లించడం అంగన్వాడీలను మోసం చేయడమేనని ఆమె విమర్శించారు. అదేవిధంగా టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు పెన్షన్‌ ఇవ్వాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా మినీ సెంటర్‌ను మెయిన్‌ సెంటర్‌గా గుర్తించాలన్నారు. ఇతర డిమాండ్స్‌ అన్నింటిని పరిష్కరించాలని గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. తక్కువ వేతనం ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల పనులు చేస్తూ అంగన్వాడీలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె అన్నారు. మరొకవైపు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి అంగన్వాడీ సెంటర్లలో మూసివేసే దానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం 100శాతం నిధులు కేటాయిస్తే ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కేవలం 60శాతం నిధులను కేటాయిస్తూ మొత్తం అంగన్వాడి వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందని ఆమె అన్నారు ఇప్పటికైనా తెలంగాణకేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేదంటే వచ్చే నెల 11 నుంచి నిరవధిక సమ్మెకు పూనుకుంటామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్‌, దశరథం, చంద్రకళ, రజిత, వరలక్ష్మీ, లక్ష్మీ, పుష్ప, యాదమ్మ, ప్రభావతి, వెంకటమ్మ పాల్గొన్నారు.



రాఘవేందర్‌కు సన్మానం



బిజినేపల్లి : మండల పరిధిలోని బోయాపూర్‌ గ్రామంలో కె.రాఘవేందర్‌కు డాక్టరేట్‌ వచ్చిన సందర్భంగా సన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా బిజినాపల్లి ఎంఈఓ భాస్కర్‌ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థి డాక్టరేట్‌ పట్టా పొందడం గొప్ప విషయమని ప్రశంసించారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్‌ రాఘవులు, గ్రామ పెద్దలు రామచంద్రయ్య, బాలయ్య, శ్రీశైలం, మల్లేష్‌, నరేష్‌, సురేష్‌, సైదులు, స్వామి, హనుమంతు, భాస్కర్‌, రామకృష్ణ, తిరుపతయ్య ఆనంద్‌, రామస్వామి, శివ, రంజిత్‌ కుమార్‌ పాల్గొన్నారు.

గద్దర్‌ యాది సభ కరపత్రాలు విడుదల



అచ్చంపేట : ప్రజా యుద్ధనౌక గద్దర్‌ యాది సభకు సంబంధించిన కరపత్రాలను బుధవారం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద కళాకారులు ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరిం చారు. అక్టోబర్‌ 13న అచ్చంపేటలో గద్దర్‌ యాది సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళాకారులు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని గద్దర్‌ వ్యాధి సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మురళి, గోపాల్‌, ప్రజా సంఘాల నాయకులు నాసరయ్య, పాతుకుల శ్రీశైలం, సౌట కాసిం, దూమర్ల భాస్కర్‌, పాండు, తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్ట్‌లతో బహుజన ఉద్యమాని ఆపలేరు

పెద్దకొత్తపల్లి : ప్రభుత్వం అక్రమ అరెస్టులతో బహుజన ఉద్యమాన్ని ఆపలేరని మండల బీఎస్పీ పార్టీ ఉపాధ్యక్షుడు అంకరి రాజు అన్నారు. బుధవారం బహుజన్‌ సమాజ్‌ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్‌ ఆర్‌ఎస్‌. ప్రవీణ్‌ కుమార్‌ పిలుపు మేరకు ఛలో సూర్యాపేట నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న కొల్లాపూర్‌ నియోజకవర్గం బీఎస్పీ నాయకులను పెద్దకొత్తపల్లి పోలీస్‌ స్టేషన్‌తో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలో మంత్రి జగదీశ్వర్‌ రెడ్డి బీఎస్పీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్‌పై దాడి చెయ్యడం హేయమైన చర్య అని, మంత్రి అరాచకాలు మితిమీరుతున్నాయి. అరచేతి అడ్డుపెట్టి సూర్యోదయం ఆపలేరన్నారు. అరెస్ట్‌ అయిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి గడుసు మధు, జంగం శివ, భాస్కర్‌, నరేష్‌, అలంపూర్‌ రాము ఉన్నారు.

ప్రజలు ఓటు తీర్పుతో బీఆర్‌ఎస్‌ను బంగాళాఖాతంలో కలపాలి



కొల్లాపూర్‌ : అడ్డగోలు సంపాదనతో దిగజారిన రాజకీయాలకు తెరతీసిన సీఎం కేసీఆర్‌ ప్రజల ఓట్లతో గెలిచి ఇతర పార్టీలోకి అమ్ముడు పోయిన నాయకులను గ్రామాల్లోకి రానివ్వకుండా తరిమికొట్టండని మాజీ మంత్రి, కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు జూపల్లి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని తమ క్యాంప్‌ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడ్డగోలు సంపాదనతో సంతలో పశువుల మాదిరి నాయకులను కోనుగోలు చేస్తూ దిగజారిన రాజకీయాలకు సీఎం కేసీఆర్‌ తెర తీశారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు తీర్పుతో బీఆర్‌ఎస్‌ను బంగాళాఖాతంలో కలిపి బుద్ధిజెప్పాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలని వినతి పత్రం

మహబూబ్‌నగర్‌ డెస్క్‌ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలపై నిరసిస్తూ తెలుగు దేశం పార్టీ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు టీడీపీ నాయకుల అధ్వర్యంలో పలు డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు. తెలుగు దేశం పార్టీ డిమాండ్లు ఇల్లు నిర్మాణానికి ఖాళీ స్థలం ఉన్న పేదవారికి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.5 నుండి రూ. 6లక్షలు ఇవ్వాలన్నారు. కట్టిన డబుల్‌ బెడ్‌ రూమ్‌లు వెంటెనే పంచాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలన్నారు. నిరుద్యోగ భృతి రూ.3016 ఇవ్వాలన్నారు. ధరణిలో ఉన్న లోపాలను సరిచేసి భూ సమస్యలతో రైతులు ఇబ్బంది పడకుండా సులభతరం చేయాలయాలన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్‌ కార్యదర్శి ఎండి.జాఫర్‌, పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీరామ్‌, మండల అధ్యక్షులు రాము, నాగరాజు, శివ పాల్గొన్నారు.

గిరిజన సంఘం మహాసభల కరపత్రం విడుదల

నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌ డెస్క్‌ :

నాగర్‌కర్నూల్‌ ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్‌ తెలంగాణ గిరిజన సంఘం (అనుబంధం) నాలుగోవ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రంలోని నమ్మక్కల్‌ జిల్లాల్లో సెప్టెంబర్‌ 19 నుండి 21 తేదీ వరకు నిర్వహిస్తున్నామని, ఆ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్‌ అన్నారు. నాగర్‌కర్నూల్‌ జిల్లాలోని సీఐటీయూ కార్యాలయంలో నాలుగో జాతీయ మహాసభల కరపత్రంను విడుదల చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దేశ్యా నాయక్‌, జిల్లా అధ్యక్ష అశోక్‌, కార్యదర్శులు శంకర్‌ నాయక్‌ ఉన్నారు.

ప్రజలను మభ్య పెట్టడానికే గ్యాస్‌ ధరలు తగ్గించారు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్‌

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో లబ్ధి పొందాలని ఆలోచనతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వంటగ్యాస్‌ ధరలు తగ్గించాలని బీఆర్‌ఎస్‌ యువజన విభాగం జిల్లా నాయకులు దారా గణేష్‌ అన్నారు. ఆయన బుధవారం కల్వకుర్తిలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా పెట్రోల్‌, డీజిల్‌, వంట గ్యాస్‌ ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై పన్నుల భారం మోపిన నరేంద్ర మోడీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 200 తగ్గించి మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. బిజెపి నాయకుల మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని రాబోయే ఎన్నికలలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. 2014లో సిలిండర్‌ ధర 400 ఉంటే నేడు 1200 రూపాయలకు పెంచిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు.

ప్రజలకు ఓటుహక్కుపై అవగాహన

నవతెలంగాణ-బిజినేపల్లి



రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని ఓటుహక్కు ప్రాధాన్యతపై ప్రజలకు కళాకారులు ఆట పాటలతో అవగాహన కల్పించారు. మండల పరిధిలోని వట్టెం గ్రామంలో బుధవారం ఎన్నికల కమీషన్‌ ఆదేశాల మేరకు గ్రామాల్లోని ప్రజలకు ఓటు ప్రాముఖ్యతను వివరించడంతో పాటు 18ఏండ్లు నిండిన ప్రతి వయోజనుడు ఓటుహక్కు నమోదు చేసుకొని విధిగా ఓటు వేయాలని సూచించారు. అనంతరం డీపీఆర్‌ఓ శాఖలో కళాకారులుగా ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ప్రచారం చేస్తున్న కళాకారులకు వేతనాలు పెంచుతూ సీఎం కేసీఆర్‌ జీవో విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేసి సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకంతో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రేలారే రేలా శివనాగులు, డప్పు నరేందర్‌, శివ, సికిందర్‌ ఉన్నారు.

డిమాండ్ల సాధనకు ఎల్‌ఐసీ ఉద్యోగుల నిరసన

కల్వకుర్తి : ఎల్‌ఐసీ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఎల్‌ఐసీ యూనియన్ల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎల్‌ఐసీ బ్రాంచ్‌ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్‌ కల్వకుర్తి శాఖ కార్యదర్శి లక్ష్మణా చారి మాట్లాడుతూ సెప్టెంబర్‌ 12న తలపెట్టిన రెండు గంటల సమ్మెకు సంబంధించి సన్నాహక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సెప్టెంబర్‌ 8, 11 తేదీలలో భోజన విరామం సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగులకు వేతన సవరణ రుణబకాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో జయింట్‌ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

రాఖీ పౌర్ణమికి ప్రత్యేక బస్సులు

మహబూబ్‌గర్‌ డెస్క్‌ : రాఖీ పౌర్ణమి పండుగ పురస్కరించుకొని నాగర్‌కర్నూల్‌ డిపో నుంచి ప్రతి రూట్‌లో ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని కావున ప్రయాణికులు ఇట్టి బస్సుల సౌకర్యాన్ని వినియోగించుకోవాలని నాగర్‌కర్నూల్‌ డిపో మేనేజర్‌ బుధవారం తెలిపారు. ప్రయాణికులు ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రైవేట్‌ వాహనాలను ఆశ్రయించరాదన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతామని, ఎలాంటి అదనపు చార్జి వసూలు చేయబడవని కేవలం ప్రస్తుతం అమల్లో ఉన్న మామూలు చార్జి మాత్రమే వసూలు చేయబడుతాయన్నారు. కావున కేవలం మీకోసం కేటాయించిన ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరగలరని ఆయన కోరారు.

గొర్రెలకు మందు, దాన పంపిణీ

నవతెలంగాణ-తాడూర్‌



మండల కేంద్రంలో ఇటీవల ప్రభుత్వం నుంచి వచ్చిన గొర్రెలకు మందు, దాన ఎంపీపీ శ్రీదేవి బుధవారం పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కురుమ యాదవులు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేసిందన్నారు. గొర్రెలను మంచిగా మేపుకొని అధిక లాభాలను పొందాలని, గొర్రెలకు ఎలాంటి రోగాలు వచ్చిన వెటర్నరీ సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌ యాదమ్మ, వెటర్నరీ డాక్టర్‌ రాజేష్‌ కుమార్‌, గొల్ల కురుమల అధ్యక్షుడు సత్యం, లబ్ధిదారులు ఎట్టయ్య ఎల్లయ్య, వెటర్నరీ సిబ్బంది సల్మా, మధు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన జూపల్లి ముఖ్య అనుచరులు



కొల్లాపూర్‌ రూరల్‌ : కొల్లాపూర్‌ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోతు న్న తరుణంలో అభివృద్ధికి ఆకర్షతులై కొల్లాపూర్‌ మండల పరిధిలోని బోడబండ గ్రామ పంచాయతీలోని సున్నపు తాండకు చెందిన జూపల్లి వర్గీయులు హరిలాలు నాయక్‌, నతీష్‌ నాయక్‌లు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీఆర్‌ఎస్‌ క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న కేసీఆర్‌కు ధన్యవా దాలు తెలిపారు. పార్టీని నమ్మి చేరిన కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కొల్లాపూర్‌ మండల బీఆర్‌ఎస్‌ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొల్లాపూర్‌ రూరల్‌ : మండల పరిధిలోని కుడికిళ్ల గ్రామానికి చెందిన మూగి లక్ష్మి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్‌ టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌ రావు మూగి లక్ష్మి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం కొల్లాపూర్‌ బ్లాక్‌ అధ్యక్షులు రాము యాదవ్‌ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్‌ మండల అధ్యక్షులు పరుశరామ్‌ నాయుడు, టౌన్‌ కాంగ్రెస్‌ అధ్యక్షులు కాంతారావు, పెంట్లవెల్లి మండల వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ రామకృష్ణ గౌడ్‌, కొల్లాపూర్‌ మండల ప్రధాన కార్యదర్శి రాజేష్‌, కుడికిళ్ల గ్రామ అధ్యక్షులు వెంకటేష్‌, కాంగ్రెస్‌ నాయకులు పుట్టపాగా చిన్న రాముడు, నడిమింటి వెంకట్‌ స్వామి, ఎం.రాంచందర్‌, కురుమయ్య, రాంచందర్‌, బాలస్వామి, రాముడు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల జాప్యంపై ప్రజలు అడగడం



మహబూబ్‌నగర్‌ డెస్క్‌ : నాగర్‌కర్నూల్‌ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌ రెడ్డి 10ఏండ్ల ప్రజా ప్రస్థాన యాత్రలో భాగంగా అభివృద్ధి పనులపైన అడిగిన ప్రజలను కాల్చి చంపిపడేస్తా అనడం బీసీ పొలిటికల్‌ జేఏసీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘాలు ఖండించాయి. నాగర్‌కర్నూల్‌ జిల్లా కేంద్రంలో బీసీ కార్యాల యంలో బీసీ సంఘాలు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ పొలిటికల్‌ జేఏసీ జిల్లా కన్వీనర్‌ డి.అరవింద్‌ చారి పాల్గొని మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌ రెడ్డి పదేళ్ల ప్రజాప్రస్థాన యాత్రలో భాగంగా నియోజకవర్గం ఐదు మండలాల్లో గ్రామ గ్రామాల్లో తను చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ప్రచారం చేసుకోవడం తప్పు కాదు గాని, మొన్న తెలకపల్లి మండలంలోని బొప్పల్లి గ్రామంలో జరిగినటువంటి పాదయాత్రలో భాగంగా బొప్పల్లి గ్రామ ప్రజలు ఆ గ్రామానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై గల జాప్యంపై ప్రజలు అడగడంతో ఎమ్మెల్యే వారిని కాల్చి చంపి పారేస్తానని అనడం ప్రజా ప్రతినిధులు, ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. అందుకే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఒకటై అందరు కలిసి ఐకమత్యంతో మనమే ఎమ్మెల్యేలుగా నిలబడి గెలిచి చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్‌ కాళ్ళ నిరంజన్‌, రైతు సంఘం అధ్యక్షులు నిరంజన్‌ యాదవ్‌, పబ్బతి శ్రీనివాసులు, సుధాకర్‌ గౌడ్‌, రాజు యాదవ్‌, బ్రహ్మచారి, రాము పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రిపై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-కల్వకుర్తి :



నాగర్‌కర్నూల్‌ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్‌ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్య లకు నిరసనగా ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్‌ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు అనిల్‌గౌడ్‌ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆమనగల్లు, మాడుగుల తదతర పోలీస్‌ స్టేషన్లలో ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేశారు. అతనిపై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటమి భయంతో డిప్రెషన్‌లోకి వెళ్లిన ఆయన కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలపై నోరు పారేసుకుంటున్నారన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

పెద్దకొత్తపల్లి : నాగర్‌కర్నూల్‌ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌ రెడ్డి కాంగ్రెస్‌ కార్యకర్తలను అసభ్యంగా మాట్లాడుతూ తుపాకితో కాల్చి చంపుతానని బెదిరించడం, బీఆర్‌ఎస్‌ కార్యకర్తలతో కాంగ్రెస్‌ కార్యకర్తలను దాడులు చేయిస్తానని బెదిరించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌ స్టేషన్లో నాగర్‌కర్నూల్‌ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పత్రాన్ని యూత్‌ కాంగ్రెస్‌ నాయకులు ఎస్సై పాశం రాజు యాదవ్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. కార్యక్రమం లోయూత్‌ కాంగ్రెస్‌ పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, జొన్నలగూడ గ్రామ అధ్యక్షులు ఇక్బాల్‌, పెద్ద కొత్తపల్లి యువజన కాంగ్రెస్‌ మండల కో-ఆర్డినేటర్‌ వడాల నాగబాబు, యువజన కాంగ్రెస్‌ నాయకులు శివరాజ్‌, శంకర్‌ యాదవ్‌, మధు నాయక్‌ పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణించండి.. బహుమతులు గెలుచుకోండి

నవతెలంగాణ-అచ్చంపేట

రాఖీ పండుగను పురస్కరించుకొని బుధవారం, గురువారం రెండు రోజులలో మహిళలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి విలువైన బహుమతులు గెలుచుకోవాలని ఉమ్మడి జిల్లా ఆర్టిసి రీజినల్‌ మేనేజర్‌ శ్రీదేవి తెలిపారు. బుధవారం ఆమె నవ తెలంగాణతో మాట్లాడారు. ప్రయాణం పూర్తయిన తర్వాత టికెట్‌ వెనకాలో పేరు, ఫోన్‌ నెంబర్‌ రాసి ఆయా బస్టాండ్‌లలో ఏర్పాటు చేసిన బాక్సులలో వేయాలని మహిళా ప్రయాణికులకు సూచించారు. తొమ్మిదో తేదీన డ్రా తీసి ఎంపికైన మహిళలకు వీఐపీలతో విలువైన బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని డిపో పరిధిలో ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో బుధవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రాఖీ ఆకారంలో నిలబడి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రక్షాబంధన్ ప్రాముఖ్యతను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు వెంకట్రాములు, ఉజ్వల, శ్రావణి, రేఖ భాయి, కల్పన, పీఈటీ భాస్కర్ , పాఠశాల విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు రక్షాబంధన్

- తోబుట్టువుల ప్రేమానురాగాలకు ప్రతీక
- పుట్టింటికి పయనమైన మహిళలు

నర్వ : తన అన్నయ్య,తమ్ముడి జీవితం ఆనందమయం కావాలని చెల్లి,అక్క నిండు మనస్సుతో కోరుకుం టూ పరస్పరం ఆనందంగా చేసుకునే తీయని వేడుక రాఖీ పండుగ.తన సోదరుడు కలకాలం సుఖసంతోషాలతో జీవించాలని కోటి దేవుళ్లను వేడుకొని ఆ దీవెనలన్నింటినీ ఓ దారంలో పోగేసి అన్న చేతికి కట్టి మురిసిపోతుంది. ఎంతదూరంలో ఉన్నా.. బిజీగా ఉన్నా ఏటా సోదరీమణులు అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టి వారి అనుబంధాన్ని చాటుకుంటారు. రాఖీ కట్టేందుకు అక్క చెల్లెల్లు అత్తారింటి నుంచి పుట్టింటికి పయనమయ్యారు. రాఖీ పౌర్ణమిని శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. అన్నా-చెల్లెలు,అక్కా-తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకొనే పండుగ. గురువారం రాఖీ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. ఈ ఏడాది రాఖీలు వివిధ డిజైన్లలో అందుబాటులో ఉన్నాయి. పూజా సామగ్రితో కూడిన రాఖీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒక్కో రాఖీ ధర రూ.5 నుంచి రూ.200 వరకు ఉన్నాయి. బంగారం, వెండి రాఖీలకు గిరాకీ ఉన్నది. నారాయణపేట జిల్లాలోని ప్రధాన కేంద్రాల్లో రక్షాబంధన్ విక్రయాలు జోరందుకుంటున్నాయి. రాఖీల కొనుగోలుదారులతో దుకాణాలు కిటకిటలాడాయి.

పార్టీలో విభేదాలున్నా సర్దుకుంటాం : ఎమ్మెల్యే



ఉండవల్లి : భారతీయ రాష్ట్ర సమితిలో చిన్నచిన్న విభేదాలు ఉన్న సర్దుకుంటామని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. ఒకే కుటుంబంలో అన్నదమ్ముల మధ్య ఎవరికో ఒకరి మీద విభేదాలు ఉంటాయని సర్దుబాటుతో ముందుకు సాగుతామని విచ్చిన్నం కాకుండా సరి చేసుకుంటామని తెలిపారు. బుధవారం వడ్డే పల్లి , అయిజ మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు అల్లంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి ఘనంగా ఆయన్ని పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అవన్నీ పట్టించుకోవడంలేదని అధిష్టానం ఆదేశాల మేరకు.. కలిసికట్టు మూడోసారి ముఖ్యమంత్రిగా కల్వకుంట చంద్రశేఖర రావును చూడాలన్నదే ప్రజల ఆకాంక్ష అని పేర్కొన్నారు. గెలుపు కోసం పాటుపడతామని కార్యకర్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి , జెడ్పీటీసీ రాజు , ఎంపీపీ రజితమ్మ , యువ నాయకుడు వీఎం అజయ్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు పాల్గొన్నారు.

అబ్రహమే సరైన నాయకుడు : ఎంపీపీ

అల్లంపూర్ నియోజకవర్గానికి సరైన నాయకుడు ఎమ్మెల్యే అబ్రహం సరైన వ్యక్తి అని ఉండవల్లి ఎంపీపీ బీసమ్మ పేర్కొన్నారు. బుధవారం ఉండవల్లి మండల కేంద్రంలోని గాంధీ గ్రామంలో సర్పంచులు, ఎంపీటీసీలు , కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఎమ్మెల్యే అబ్రహంకి మద్దతుగా నిరసన తెలిపారు. ఎమ్మెల్యే అబ్రహం నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అధిష్టానం ఆదేశాల మేరకు ..ఎమ్మెల్యే అబ్రహంని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగం అధ్యక్షులు సురవరం లోకేశ్వర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట. దేవన్న సర్పంచులు ఎంపీటీసీలు బి ఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ



నారాయణపేటటౌన్ : సమగ్ర శిక్ష అభియాన్ నారాయణపేట మండల విలీన విద్యా కార్యక్రమంలో భాగంగా నారాయణపేట భవిత కేంద్రంలో బుధవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. వివిధ రకాల వైకల్యాలు కలిగిన సెలబ్రల్పాల్సి, ఆర్థోపెడిక్, డౌన్ సింద్రోం మానసిక దివ్యాంగులైన విద్యార్థులకు డాక్టర్ ప్రీతిగౌడ్ ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇంటి దగ్గర పిల్లలకు ఫిజియో చేయించాలని అన్నారు. ప్రతివారం నిర్వహించే ఫిజియోథెరపీ శిబిరాన్ని దివ్యాంగులు వినియోగించుకొని సత్ఫలితాలు పొందాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ అంగ వైకల్య విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శారీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్టుల ప్రదానం



జోగులాంబగద్వాల : కేటీ దొడ్డి మండలం గంగన పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనార్ధన్ రెడ్డి సహకారంతో ఎంపీపీ మనోరమ విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. జనార్ధన్ రెడ్డి బెల్టులు ఉచితంగా పంపిణీ చేయడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ , ఉపాధ్యాయబృందం గ్రామపెద్దలు శేఖర్ రావు, జానీ, లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిభ పురస్కారాలు అందజేత



మాగనూర్ : మండలంలోని నేరడగం గ్రామంలో పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం పీఠాధిపతి పంచమా సిద్ధలింగ మహా స్వాముల వారి జన్మదినం పురస్కరించుకొని మఠం ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని స్వామివారికి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిసతీమణి చిట్టెం సుచరిత ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 2022 2023 విద్యా సంవత్సరానికి పది, ఇంటర్‌లో ప్రథమ ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన, ఎస్సై లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభ పురస్కారాలు పంచమసిద్ధ లింగ మహాస్వాముల వారి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరడగం గ్రామంలో ఉన్నటువంటి మఠం చాలా శక్తివంతమైన మఠమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండలం జెడ్పీటీసీ అంజిలమ్మ పాటిల్ ,నేరడగం సర్పంచ్ అశోక్ గౌడ్, ఎంపీటీసీ కే ఎల్లారెడ్డి , మక్తల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్ , బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా , బీజేపీ రాష్ట్ర నాయకులు బీ కొండయ్య , శంకర్ , రవికుమార్ , వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు , యువకులు , మఠం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాల మార్పునకు ప్రతిపాదనలు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

జోగులాంబ గద్వాల : ఓటర్ల సౌకర్యార్థం పలు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఐ డీ ఓ సీ సమావేశపు హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని తెలిపారు. శాసనసభా నియోజకవర్గాల వారీగా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వేరే ప్రాంతానికి తరలించాల్సిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు, ఓటర్ల సంఖ్య ఆధారంగా ఒకే పోలింగ్ స్టేషన్ లో విలీనం అయ్యే పోలింగ్ కేంద్రాల వివరాలతో కూడిన ప్రతిపాదనలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా చర్చించారు. 1400 పైగా ఉన్న ఓటర్లు కలిగిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, కొత్తగా ఏర్పడిన కాలనీల పరిధిలో కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు, రెండు కిలోమీటర్లు అంతకంటే ఎక్కువ దూరంలో పోలింగ్ స్టేషన్లు ఉన్న ప్రాంతాలను గుర్తిస్తూ కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 592 పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించడం జరిగిందని వివరించారు. మార్పులు, చేర్పులు జరిగిన పోలింగ్ కేంద్రాల గురించి ఓటర్లకు తెలిసేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు అంశాలపై వారికి అవగాహన కల్పిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. ఎక్కడైనా డూప్లికేషన్ ఉన్నట్లు గుర్తిస్తే తమ దృష్టికితెసుకు రావాలని సూచించారు. ఈ సమావేశం లో సి సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, సురేష్, బీ ఆర్ ఎస్ నాయకులు సుభాన్ , వై ఎస్ ఆర్ సీపీ అతికూర్ రహిమాన్ , కాంగ్రెస్ నాయకులు షేక్ జిమల్ , బీజేపీ తరుణ్ కుమార్ ,సీపీ ఐ ఆంజనేయులు , సీపీ(ఐ)ఎం ఉప్పేరు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ప్రకృతిని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ



కోస్గి : పర్యావరణ హితంగా తమ జీవనశైలిని మార్చుకొని ప్రకృతిని కాపాడుకుంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. బుధవారం మండలంలోని ముశ్రీఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ భాగస్వామ్యంతో ఎర్త్ క్లబ్ విద్యార్థులు వృక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త వార్ల మల్లేశం మాట్లాడుతూ రోజురోజుకి పెరిగిపోతున్న వివిధ రకాల వాతావరణ కాలుష్యాలతో పర్యావరణం తన సహజ స్థితిని కోల్పోయి జీవుల మనుగడకు ముప్పు వాటిల్లె ప్రమాదం ఏర్పడిందని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో రకాల జీవజాతులు అంతరించి పోయాయని మరిన్ని ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయన్నారు. ఆవాసాల విధ్వంసం వల్ల జీవవైవిధ్యం దెబ్బతిని ఆహారపు గొలుసులు పెను మార్పులు ఏర్పడుతున్నాయని అన్నారు. అంతకుముందు విద్యార్థులు గుడ్డ ముక్కలు, ధాన్యపు గింజలు, సహజ దారాలతో, పర్యావరణహిత రాఖీలు తయారు చేశారు. పాఠశాలలోని చెట్లకు సాంప్రదాయ రీతిలో రాఖీలు కట్టి తోబుట్టువులుగా భావిస్తూ హారతులిచ్చారు. ప్రాణ వాయువు అందిచే చెట్లను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. పాఠశాలలోని పురాతన పెద్ద చెట్టును మదర్ ట్రీ (చెట్టు తల్లి) గా ఎంపిక చేసి పెద్ద రాఖీని కట్టి చెట్టు పట్ల తమ ప్రేమను చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీదేవి రాజశేఖర్ మూర్తి, మోహన మురళి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు భద్రత కల్పించేందుకు రూట్ మార్చ్

- మక్తల్ సీఐ రామ్‌లాల్



ఊట్కూర్ : ప్రజలకు భద్రత, భరోసా కల్పించడానికి పలు వీధుల్లో రూట్ మార్చ్ నిర్వహించడం జరిగిందని మక్తల్ సీఐ రామ్ లాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఊట్కూరులో రాబోయే ఎలక్షన్స్, గణేష్ పండుగ సందర్భంగా రాపిడ్ యాక్షన్ ఆర్ ఏ ఎఫ్ ఫోర్స్, పోలీసులతో ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత పై భరోసా కల్పించడానికి ఫ్లగ్ మార్చ్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ఊట్కూర్ కమ్యూనికల్ సెన్సిటివ్ అని, రాబోయే ఎలక్షన్ గణేష్ మిలాద్ ఉన్ నబీ ఉన్నందునమండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా వీధులలో రూట్ మార్చ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ అంబేద్కర్ చౌరస్తా నుంచి ఈశ్వర్ దేవాలయం, వివేకానంద చౌరస్తా, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి హనుమాన్ టెంపుల్, పంచ మసీద్, ఎల్బీనగర్, భవానీ మందిర్, బీజేపీ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ లు, రాబిన్ బాబు, సూరజ్, ఎస్సై గోకరి ,ఆర్ ఎ ఎఫ్ ఫోర్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వేతన సవరణ చేపట్టాలి

- ఎల్ఐసీ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి రంగారావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వేతన సవరణ చేపట్టాలని గద్వాల బ్రాంచ్ ఎల్ఐసీ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ఐసీ ఆఫ్ ఇండియా లోని జాయింట్ ఫ్రంట్ పిలుపులో భాగంగా బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ పెన్షన్ 15 శాతం నుంచి 30 శాతం పెంచాలని అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి విన్నవించిన పెడచెవిన పెడుతున్నారన్నారు. నూతన పెన్షన్ విధానం లబ్ధిదారులకు మేనేజ్మెంట్ యొక్క కంట్రిబ్యూషన్ 10 శాతం నుంచి 14శాతం ఇవ్వాలన్నారు. ఎల్ఐసీ ఉద్యోగులకు వేతన సవరణ బకాయి ఏర్పడి సంవత్సరం దాటిపోయిందని బ్యాంకింగ్ సెక్టార్‌లో వేతన సవరణ సంబంధించిన చర్చలు ఇప్పటికే మొదలయ్యాయని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎల్ఐసీ మేనేజ్మెంట్ ఏ రకమైన సానుకూల స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన రిక్రూట్మెంట్ చేపట్టి ఉద్యోగుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలన్నారు. ఇతర అలవెన్స్ విషయాల్లో మేనేజ్మెంట్ ఏకపక్ష నిర్ణయం చేయకుండా చర్చలకు అవకాశం ఇవ్వాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక ..



ధరూర్ : గద్వాల పట్టణంలోని జెడ్పీ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ సరిత సమక్షంలో కేటీదొడ్డి మండలంలోని యర్సన్‌దొడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కే.గోవింద్, హులిగప్ప అధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.అలాగే గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలంలోని విఠలపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్,బీజేపీ నాయకులు, తాజా, మాజీ వార్డ్ మెం బర్లు మల్దకల్, వీరన్న, చెన్నయ్య లతో పాటు మాజీ ఎంపీటీసీ షేక్షావలీ అధ్వర్యంలో తాలూకా కో ఆర్డినేటర్, జెడ్పీ చైర్‌పర్సన్ సరిత సమక్షంలో 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ , జెడ్పీ చైర్ పర్సన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆంజనేయులు, గోవింద్, గోపాల్, మల్లయ్య, హరికృష్ణ, క్రిష్ణ, బీమన్న, యమ్మరెడ్డి, ఆంజనే యులు బజారీ, కిష్టప్ప, వరప్ప, కృష్ణ తదితరులు ఉన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయ కులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సవారమ్మ గోవింద్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, ఎల్కూర్ శేఖరయ్య, నరసింహులు, తిమ్మప్ప, మహబూబ్, సలీం, అక్బర్, ఆంజన్న, సురేష్, ఎర్ర తిమ్మన, చంద్రన్న, కురువ రాజన్న, చిన్న కిష్టన్న, శేఖర్, టీ.కిష్టన్న, మద్దిలేటి ఆచారి, పరుశ తదితరులు పాల్గొన్నారు..

సింగర్ ఉషకు సన్మానం

ఊట్కూర్ : మండలంలోని పెద్ద జట్రం గ్రామానికి చెందిన సీమ దసరా చిన్నోడు సింగర్ ఉషను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్‌లో కళా రంగంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జట్రం సర్పంచ్‌తో పాటు వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్ , చిన్న పొర్ల గ్రామ ఎంపీటీసీ రవి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



6న అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

- ఎమ్మార్పీఎస్ నాయకులు



గట్టు : సెప్టెంబర్ 06న జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గంజిపేటలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని జిల్లా సీనియర్ నాయకులు ఎంజీ నరసింహులు, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు డీలర్ సాకే ప్రభుదాస్ , జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్, జోగుళాంబగద్వాల జిల్లా ఇన్‌చార్జి గూట విజయ్ లతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. బుధవారం మండలంలోని మాచర్ల గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి యేసన్న ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీరణ సాధించేవరకు నూతన నాయకత్వం ఉద్యమించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తోనే మాదిగ ఉపకు లాలకు అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు యువకులు ముందుండి ఉద్యమం నడిపించాలని పిలుపునిచ్చారు. అలాగే హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎమ్మా ర్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా జిల్లా సీనియర్ నాయకులుమిట్ట దొడ్డి ఇమ్మనియేలు, బలిగేరా ముక్కరయ్య ,రాముడు , మాజీ గ్రామ అధ్యక్షులు సుందరాజ్ , హనుమంత్ , స్వామి , బడే సాబ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో..
బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేరిక



మల్దకల్: నడ్డిగడ్డ హక్కుల పోరాట సమితి చేస్తున్న ఉద్యమ పోరాటాన్ని చూసి మండలంలోని ఎల్కూర్, గొర్లఖాన్ దొడ్డి, అమరవాయి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ , బీజేపీ నాయకులు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో బుధవారం నడ్డిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి గొంగళ్ల రంజిత్ కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నడ్డిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో రెండు బంగ్లా కుటుంబాలకు వ్యతిరేకంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి అనేక సమస్యలపై, పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముందుకు సాగుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో ఓటు అనే బలమైన ఆయుధంతో కుటుంబ పాలనకు బుద్ధి చెప్పాలని అన్నారు. చేరిన వారిలో అమరవాయి నుంచి మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న, తెలుగు బీసన్న, లోట తిమ్మప్ప, పరుశరాముడు, నరసింహులు, ఎలక నరసింహులు, హరిజన నరసన్న, ఏసన్న, హరిజన బుచ్చన్న, వడ్డే పెద్ద నరసింహులు, గడ్డమీది చిన్న బిసన్న, గొకరి, ఈరన్న, బోయ తిమ్మప్ప,వడ్డే రాజు, ఆనందం గొర్లఖాన్ దొడ్డి నుండి సురేష్, కొండన్న, గుండన్న, రొడ్డప్ప, రవి, మార్క్, మల్దకల్, రాము, నల్లరెడ్డి, బుజ్జి, ఎల్కూర్ నుంచి నీల పాండు, కే మధు బోయ తిమ్మప్ప తిమ్మప్ప నాయుడు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, కార్యదర్శి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం



ధరూర్ : నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని 12వ రోజు విద్యుత్ సబ్ స్టేషన్ వెనకాల కాలనీ , గంజిపేటలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల తరపున ప్రశ్నించే గొంతుకగా పోరాటం చేస్తున్నామని గద్వాల పట్టణ ప్రజలు ప్రశ్నించే గొంతుకలకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో గద్వాల గడ్డపైన బహుజన జెండా ఎగరడం కోసం ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, ఖాజా, ఇంతియాజ్ ,జిల్లా నాయకులు, తిమ్మప్ప, బలరాం నాయుడు, వెంకట్ రాములు, గోపాల్, మీసాల కిష్టన్న, చిన్నా రాముడు, సర్వేస్, అంజి, దస్తగిరి గౌడ్, భీమన్న గౌడ్, గుండన్న, రంగస్వామి, దరేప్ప తదితరులు పాల్గొన్నారు.

గోతుల మయంగా రోడ్డు



ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ గ్రామం నుంచి పులుమామిడి, బిజ్వార్ అవుసలోనిపల్లి గ్రామాల్లోని మధ్య రహదారి కోతకు గురై గుంతల మయంగా మారింది. దీంతో వాహనదారులు పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపురించింది. బీటీ రహదారి గుంతల మయంగా మారడంతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదని ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రోడ్డుపై పడిన గుంతలకు మరమ్మతులు చేయించాలని వాహనదారులు, పాదచారులు, తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి జిల్లా సమన్వయకర్త మహేష్ గౌడ్ కోరారు.

విష సర్పాలకు అడ్డగా.. ఈ డబ్బా



నారాయణపేటటౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 24 బహార్ పేటలో పురాతనమైన డబ్బా పాడుబడిన ఇంటి ప్రక్కన ఉండడంతో విష సర్పాలకు నిలయంగా మారి ంది. ఎప్పుడూ ఏ ప్రమా దం ముంచుకొస్తుందోనని భయాం ందోళనకు గురవుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. అటునుంచి దారిన పోయే చుట్టుపక్కల వారు భయంతో వెళ్లవలసి వస్తున్నది. ఈ విషయం మున్సిపల్ కమిషనర్ కు తెలియజేసినప్పటికీ పెడచెవిన పెడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకవేళ పాముకాటుకు గురై జరగరాని సంఘటన జరిగితే బాధ్యులు ఎవరని వార్డు ప్రజలు వాపోవుచున్నారు. ఎవరికీ ప్రాణ హాని జరగక ముందే మున్సిపల్ కమిషనర్ స్పందించి పాడుపడిన డబ్బాను తొలగించాలని ప్రజలు కోరుచున్నారు. ఈ విషయంపై నవ తెలంగాణ రిపోర్టర్ కమిషనర్ ను విచారించగా తొలగిస్తామని పేర్కొన్నారు.